

ఉప్పునుంతలలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



అమ్రాబాద్ ఎమిరెడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధి చేసిన వారినే గెలిపిద్దాం

- ఇంటింటి ఎన్నికల ప్రచారంలో గులాబీ శ్రేణులు
- సీఎం కేసీఆర్ వల్లే పొలాలకు సాగునీరు
- అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు అమలు

అచ్చంపేట టౌన్/ ఉప్పునుంతల, నవంబర్ 16: ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు దూసుకెళ్తున్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమైందని, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారని ఇంటింటి ప్రచారంలో నాయకులు పేర్కొంటున్నారు. అచ్చంపేట పట్టణంలో ప్రతి వార్డులో ఇంటింటి ప్రచా రం జోరుగా సాగుతున్నది. గురువారం పట్టణంలోని 20వ వార్డులో కౌన్సిలర్ రమేశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచా రం గడపగడపకూ, దుకా ణదారులతో, టిఫిన్ సెంటర్, టీ కొట్టు వారితో పలకరించుతూ జోరుగా నిర్వహిం చారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికీ చూపిస్తూ అందులో ఉన్న పథకాలను వివ రిం చారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు గత పదేండ్లలో అచ్చంపేట నియో జక వర్గాన్ని అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేప ట్టారని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాయన్నారు. అభివృద్ధిని కోరుకునే నాయకుడికి ఓటు వేయాలని, మూడో సారి భారీ మెజార్టీతో గువ్వల బాలరాజును గెలిపించుకుం దామని కోరారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు లింగం యాదవ్, ఉపాధ్యక్షుడు వీరా చారికాసోజు, ప్రచార కార్యదర్శి మర్రిపల్లి అనిల్‌యాదవ్, పార్టీ శ్రేణులు, సీని యర్ నాయకులు వెంకటయ్య, గోపాల్, యాదగిరి, శంకర్ చారి, రాము చారి, దండుగల రమేశ్ పాల్గొన్నారు.



అచ్చంపేట టౌన్: ఇస్త్రీ షాప్‌లో ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**ఉప్పునుంతల మండలంలో...**

ఉప్పునుం తల మండలంలోని కంసానిపల్లి, ఉప్పునుం తల, సదగోడు, పెద్దాపూర్, పెనిమిళ్ల , తాడూర్, సూర్యతండా, మర్రిపల్లి తదితర గ్రామాల్లో గురు వారం బీఆర్ఎస్ నాయకులు కారు స్పీడుతో ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. కారు గుర్తుకు ఓటేసి గువ్వల బాలరాజును గెలిపిం చాలన్నారు. కార్యక్రమంలో రవిందర్ రావు, భూపాల్‌రావు, గోపాల్‌రెడ్డి, వెంకటయ్య, భాస్కర్, గణేశ్, శ్రీను, పర్వతాలు, మల్లయ్య, పరశురాములు, శేఖర్, లింగస్వామి, రాంప్రసాద్, వెంకటేశ్, మల్లేశ్, సుధాకర్, రాజు, చిన్న జంగయ్య పాల్గొన్నారు.



లింగాల: అప్పాయిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



అచ్చంపేట రూరల్ : సింగారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ ఎస్ శ్రేణులు

# గులాబీపార్టీని ఆశీర్వదిద్దాం

అచ్చంపేట రూరల్, నవం బర్ 16 : అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాల రాజు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం మండలంలోని సింగారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. గ్రామాధ్యాక్షులు గండికోట శేఖర్ మాట్లాడుతూ పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటి ప్రచారంలో వివరిం చారున్నారు. ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచిం చాలని, పనిచేసే ప్రభుత్వాన్ని మరో మారు గెలిపిం చాలని కోరారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లింగాలలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు , ప్రత్యేక బలగాలు

## పోలీసు బలగాల కవాతు

లింగాల, నవంబర్ 16 : ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గురువారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. మండల కేంద్రంలోని బంజార కాలనీ నుంచి ప్రధాన విధుల గుండా పోలీసు బలగాలతో ర్యాలీ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కవాతు నిర్వహించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికలు సజావు జరిగేందుకు ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో సెలూన్ దగ్ధం

అమ్రాబాద్, నవంబర్ 16 : షార్ట్ సర్క్యూట్‌తో హేర్ కటింగ్ సెలూన్ దుకాణం దగ్ధమైన ఘటన పదరలో గురువారం చోటుచేసుకుంది. బాధితుడు గోలి యాదగిరి తెలిపిన వివరాలు.. తెల్లవారు జామున దుకా ణం పైన ఉన్న విద్యుత్ తీగల ద్వారా షార్ట్ సర్క్యూట్ జరిగి దుకాణంలోకి చేరిందని, దీంతో పొగలు వస్తున్నట్లు గమనిం చిన గ్రామస్తులు విషయం తెలుపడంతో దుకాణం తెరిచానని యాదగిరి తెలిపారు. లోపల సెలూన్ సామగ్రి, ఫర్నీ చర్ అంతా పూర్తిగా కాలిపోయిందని, దాదాపు రూ.2ల క్షల ఆస్తి నష్టం జరిగిందని పేర్కొన్నారు. బాధితుడిని ఆదుకో వాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరు తున్నారు.

## సీ గ్రేడ్ విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమం

అమ్రా బాద్, నవం బర్ 16: విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సీ గ్రేడ్ విద్యార్థుల కోసం తొలిమెట్టు కార్యక్రమాన్ని గురువారం కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాగుతూ ఎన్ఎ స్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో మన డిగ్రీ కళా శాల నుంచి కొంత మంది వలంటీర్లు ప్రతి శని వారం వారు ఎంచుకున్న పాఠశాలకు వెళ్లి సీ గ్రేడ్ విద్యార్థులకు కనీస అభ్యసన సామ ర్థ్యాలు, చతుర్విద ప్రక్రియలు, సబ్జెక్టులను ప్రణా ళికా బద్ధంగా చదివే అంశాల గురించి వివ రిస్తారన్నారు. అనంతరం వలం టీర్లకు గుర్తింపు పత్రాలు అందజేశారు.

## పేదల జీవితాల్లో వెలుగు నింపిన కేసీఆర్



చారకొండలో ఇంటింటి ప్రచారంలో నాయకులు

చారకొండ, నవంబర్ 16 : రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలు అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని ఎంపీపీ గుండె నిర్మలా విజేందర్‌గౌడ్ అన్నారు. గురు వారం మండల కేంద్రంలో విప్ గువ్వల బాలరాజుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఎంతో భరోసా కల్పిస్తున్నా యని, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే మళ్లీ పేదలకు కష్టాలు వస్తాయన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరిం చాలని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి విప్ గువ్వల బాల రాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు గజ్జెయాదయ్య గౌడ్, ఉప సర్పంచ్ నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు యాద గిరిగౌడ్, కొండల్‌గౌడ్, సవా రిజంగయ్య, పర్వతాలు, ఈదమయ్య, పల్చువెంకటయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రచార జోరు



వంగూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

వంగూరు, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ మండల ప్రచార కన్వీనర్, అధ్యక్షుడు గణేశ్‌రావు అన్నారు. మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఊపం దుకుంది. అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి,విప్ గువ్వల బాల రాజుకు మద్దతుగా వంగూరులో గురు వారం గణేశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం చేశారు. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడంతో పాటు మహి ళలకు నెలకు రూ.3 వేలు అందుతాయని, వంటగ్యాస్ రూ.400కే లభిస్తుందని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి గువ్వల బాల రాజును అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో జెడ్పీ కోఆప్షన్ హమీద్, సర్పంచ్ లావణ్య, నాయకులు ఎల్లాగౌడ్, జంగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

లింగాల, నవం బర్ 16 : మండలంలోని అంబట్‌పల్లికి చెందిన శేఖర్ అనారో గ్యంతో మృతి చెందారు. విషయం తెలు సుకున్న 1984–85 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వవిద్యార్థులు గురు వారం ఇంటికి వెళ్లి మృతుడి భార్యను పరామర్శిం చారు. రూ.30వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రవిశంకర్, విద్యార్థులు పరశురాములు, బాలరాజు, ఉమాదేవి, జయశ్రీ, హైమావతి, రాంరెడ్డి, వెంక టరెడ్డి ఉన్నారు.

## రాజకీయ పార్టీలు సహకరించాలి

■ కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌క ర్నూల్, నవంబర్ 16 : జిల్లాలో శాసనసభ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావ రణంలో, పారదర్శకంగా నిర్వహిం చేందుకు రాజకీయ పార్టీల ప్రతిని ధులు జిల్లా యంత్రాం గానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ సూచించారు. గురు వారం ఐడీవోసీలో రాజకీయ పార్టీల ప్రతిని ధులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల తుది జాబితా విడుద లైన నేపథ్యంలో రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహక రిం చాల న్నారు. అక్టోబర్ 4న ప్రక టించిన రెండో ఎస్ఎ స్ఆర్ జాబితా ప్రకారం జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలలో 7,09,076 మంది ఓటర్లు ఉన్నారని, వారందరికీ ఓటర్ స్లిప్పులను బీఎల్వోలు అధికారికంగా పంపిణీ చేస్తారని చెప్పారు. జిల్లాలో ఇంటి నుంచే ఓటు వేసేందుకు ఫామ్ 12డీ ప్రకారం 300 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. సమావేశంలో వైఎస్సార్‌టీపీ నుంచి హుస్సేన్, బీజేపీ నుంచి రాజవర్ధన్‌రెడ్డి, బీఎస్పీ నుంచి రామకృష్ణ, సీపీఐ నుంచి శివ శంకర్, కాంగ్రెస్ నుంచి డేవిడ్, ఎన్నికల డీటీ రాఘవేందర్, మాలతి పాల్గొన్నారు.